www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
20 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# పాలమూరు గడ్డపై బీజేపీ సమరశంఖం

- నేడు మహబూబ్‌నగర్‌కు ప్రధాని నరేంద్ర మోడీ
- పర్యటనకు ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చురకలు వేసిన మోడీ
- బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారు
- ప్రజలు కాంగ్రెస్‌పై కూడా అంతే అవిశ్వాసంతో ఉన్నారు
- ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంలేని వంశపారంపర్య పార్టీలని ఫైర్
- నేడు రూ. 13,500 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు
- తెలుగులో ట్వీట్ చేసి ఆశ్చర్యపరిచిన ప్రధాని
- జ్వరంతో ప్రధాని పర్యటనకు సీఎం కేసీఆర్ దూరం

హైదరాబాద్,విశాలభారతి: తెలంగాణలో ఎన్నికల హీట్ స్టార్ట్ అయింది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ సైతం పావులు కదుపుతోంది. అందులో భాగంగానే తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తన పర్యటనకు ముందు కాంగ్రెస్ , బీఆర్ఎస్‌లపై ఆయన విమర్శలు గుప్పించారు. ఈ రెండూ వంశ పారంపర్య పార్టీలేనని , వీటికి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం లేదన్నారు. ఈ మేరకు ఆయన తెలుగులో ట్వీట్ చేశారు. '' రేపు, అక్టోబర్ 1వ తేదీన నేను మహబూబ్‌నగర్‌లో ర్యాలీలో ప్రసంగిస్తాను. అసమర్థ

..మిగతా 2 లో



# కేటీఆర్ కు నిద్రలో కూడా కమీషన్ల కలవరింపే

- దళితబంధులో అవినీతి జరుగుతోందని కేసీఆర్ ఒప్పుకున్నారు
- కాంగ్రెస్ ను కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదం
- లిక్కర్ స్కామ్ లో 300 కోట్ల దోచుకున్నారు
- కేటీఆర్ కు రేవంత్ రెడ్డి కౌంటర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** బీఆర్ఎస్ ప్రభుత్వం,మంత్రి కేటీఆర్‌పై ట్విట్టర్ వేదికగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంత్రి కేటీఆర్‌కు చేసిన ట్విట్‌కు రి ట్విట్‌లో కౌంటర్ ఇచ్చారు. ''కాంగ్రెస్ 6 గ్యారంటీలను చూసి తండ్రికి చలి జ్వరం పట్టుకుంటే, కొడుకేమో పూర్తిగా మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నాడు. నిండా అవినీతిలో మునిగి, నిద్రలో కూడా కమీషన్ల గురించే

..మిగతా 2 లో



# ఆ రెండు మండలాల్లో అందరికీ దళితబంధు

## ఈ స్కీమ్ ఎంతో గొప్పది

- సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సత్తుపల్లి కష్టాలు తీరుతాయి
- ముఖ్యమంత్రి కేసీఆర్ ను గెలిపించండి
- కర్ణాటక నుంచి డబ్బుల మూటలు వస్తున్నాయి
- జనం మోసపోవద్దు :ఐటీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

'తెలంగాణలోని ఎస్సీలు స్వతంత్రంగా ఎదగాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెట్టారు. ఇంతకు ముందు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ నన్ను ఒక విషయం అడిగారు. మా నియోజకవర్గాల్లోని సత్తుపల్లి, బోనకల్లు మండలాల్లో ఉన్న అన్ని ఎస్సీ కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని కోరారు. గతంలో సీఎం కేసీఆర్ చింతకాని పర్యటనకు వచ్చిన సమయంలో అందరికీ

..మిగతా 2 లో



# తహసీల్దార్ ఇంట్లో నోట్ల కట్టలు

- 2 కోట్ల నగదు సీజ్ చేసి అధికారులు?
- భారీగా నగదు కూడబెట్టిన అధికారులు

..మిగతా 2 లో




# పాలమూరు గడ్డపై బీజేపీ సమరశంఖం

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారు. ప్రజలు కాంగ్రెస్‌పై కూడా అంతే అవిశ్వాసంతో ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం లేని వంశపారంపర్య పార్టీలు.'' అంటూ మోడీ ఎద్దేవా చేశారు. '' మహబూబ్‌నగర్‌లో రేపు, అక్టోబర్ 1వ తేదీన నేను రూ. 13,500 కోట్లకు పైగా రహదారులు, కనెక్టివిటీ, ఎనర్జీ , రైల్వేలతో సహా విభిన్న రంగాలకు చెందిన అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపన చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. '' అని ప్రధాని ఆకాంక్షించారు. మరోవైపు రేపటి ప్రధాని మోడీ పర్యటనకు మరోసారి సీఎం కేసీఆర్ దూరంగా వుండనున్నారు. ఆయనకు బదులుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రధానికి స్వాగతం పలకనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుతం వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఆయన ఇంకా కోలుకోనందునే కేబినెట్ సమావేశం కూడా వాయిదాపడిన సంగతి తెలిసిందే.

**ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన షెడ్యూల్**

ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి మోడీ చేరుకుంటారు. 1.35కి ఎయిర్‌పోర్ట్ నుంచి వాయుసేన ప్రత్యేక హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్‌కు పయనం. మధ్యాహ్నం 2.05 గంటలకు పాలమూరుకు చేరుకుంటారు. 2.15 నుంచి 2.50 వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనల్లో మోడీ పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సమరభేరి పేరిట బీజేపీ నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో సాయంత్రం 4.45 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి తిరిగి పయనమవుతారు.

**శంకుస్థాపన,జాతికి అంకితం చేయనున్న కార్యక్రమాలు**

- నాగ్‌పూర్‌విజయవాడ ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించి రూ. 6400 కోట్ల విలువైన రోడ్డు ప్రాజెక్టులు శంకుస్థాపన
- హైదరాబాద్‌విశాఖపట్నం కారిడార్‌కు సంబంధించిన NH 365BB రహదారి ప్రాజెక్ట్‌లో 59 కి.మీ పొడవు గల సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లేనింగ్‌లకు రూ. 2460 కోట్ల భారతమాల పరియోజన కింద అభివృద్ధి చేయబడిన రహదారి ప్రారంభోత్సవం.
- రూ. 500కోట్లు '37 కి.మీల జక్లెయిర్ - కృష్ణా కొత్త రైల్వే లైన్' శంకుస్థాపన
- కర్ణాటకలోని హాసన్ నుండి చెర్లపల్లి వరకు ఆయిల్ అండ్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టుకు రూ. 2710 కోట్ల శంకుస్థాపన మరియు అంకితం
- కృష్ణపట్నం నుండి హైదరాబాద్ (మల్కాపూర్) వరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) యొక్క ₹1940cr'మల్టీప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్) శంకుస్థాపన
- హైదరాబాద్ విశ్వవిద్యాలయం యొక్క ఐదు కొత్త భవనాలను మోదీ ప్రారంభించనున్నారు. (స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్కూల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ & స్టాటిస్టిక్స్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, లెక్చర్ హాల్ కాంప్లెక్స్ ,మరియు సరోజినీ నాయుడు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ & కమ్యూనికేషన్).

# తహసీల్దార్ ఇంట్లో నోట్ల కట్టలు

**విశాలభారతి, హైదరాబాద్:**

ఓ తహసీల్దార్ కోట్లకు పడగెత్తాడు. రియల్ ఎస్టేట్ భారీ ఎత్తున జరిగే కందుకూరు ఏరియాలో పని చేయడంతో భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ అధికారులకు సమాచారం అందింది. దీంతో అతడి ఇంట్లో తనిఖీలు చేశారు. ఓ ట్రంక్ పెట్టెలో దాదాపు రూ. 2 కోట్ల నగదు దొరికినట్టు సమాచారం. రంగారెడ్డి జిల్లా కందుకూరు తహసీల్దార్ మహేందర్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ దాడులు(ACB Raids) నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి హస్తినపురం షిరిడీ సాయినగర్ కాలనీలోని తన ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని ఆరోపణలు రావడంతో అధికారులు రైడ్స్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్లగొండ జిల్లా మర్రిగూడ తహసీల్దార్‌గా మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి విధులు నిర్వర్తిస్తున్నారు. 2 కోట్ల రూపాయలు నగదు దొరికినట్లు సమాచారం.విలువైన డాక్యుమెంట్ల కోసం అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

# కేటీఆర్ కు నిద్రలో కూడా కమీషన్ల కలవరింపే

**మొదటిపేజీ తరువాయి**

కలవరించే మీరా కాంగ్రెస్ గురించి మాట్లాడేది?. పక్క రాష్ట్రంపై నీ గాలి మాటలను కాసేపు పక్కన బెట్టి, తెలంగాణలో మీ కల్వకుంట్ల SCAMILY గురించి చెప్పు.. దళిత బంధులో 30 శాతం కమీషన్లు దండుకుంటున్నమని స్వయంగా మీ నాన్ననే ఒప్పుకున్న సంగతి గురించి చెప్పు.. లిక్కర్ స్కామ్‌లో మీ చెల్లి రూ.300 కోట్లు వెనకేసిందని దేశమంతా చెప్పుకుంటున్న మాటల గురించి చెప్పు.. భూములు, లిక్కర్ అమ్మితే తప్ప తెలంగాణలో పాలన నడుస్తలేదని కాగ్ కడిగేసిన విషయం గురించి చెప్పు.. తెలంగాణలో ఎన్ని ప్రభుత్వ భూములను అమ్ముకున్నారో, ఎన్నిఎకరాలను మీ రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టిండ్రో, ఎంత మంది మీ బినామీ బిల్డర్లతో హైదరాబాద్ మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారో, ఎన్ని లక్షల చ. అడుగుల స్థలాలు మీ మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయో.. అన్నీ లెక్కలతో సహా తేలుస్తాం. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం నీ వల్ల కాదు..



# కొనసాగుతున్న భారత్ పతకాల వేట

- కార్తీక్ కుమార్ కు రజతం
- గుల్వీర్ సింగ్ కు కాంస్యం

**విశాలభారతి, స్పోర్ట్స్ డెస్క్:** ఆసియా క్రీడల్లో భారత్ దుమ్మురేపుతోంది. పతకాల పంట పండిస్తోంది. తాజాగా రెండు పతకాలు భారత్ ఖాతాలో పడ్డాయి. 10 వేల మీటర్ల పరుగు పందెంలో భారత్ అథ్లెట్ కార్తీక్ కుమార్ రజత పతకం గెలవగా, గుల్వీర్ సింగ్ కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. 10వేల మీటర్ల లక్ష్యాన్ని కార్తీక్ 28.15 నిమిషాల్లో (28:15:38) పూర్తి చేయగా, గుల్వీర్ సింగ్ 28.17 నిమిషాల్లో (28:17:21) పూర్తి చేశాడు. అంతకుముందు పురుషుల స్క్వాష్ విభాగంలో చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై విజయం సాధించి భారత్ బంగారు పతకాన్ని కొల్లగొట్టింది. టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో రోహన్ బోపన్నరుతుజ జోడీ స్వర్ణం సాధించింది. దీంతో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 38 కి చేరింది. ఇందులో 10 బంగారు పతకాలు, 14 రజతం, 14 కాంస్య పతకాలున్నాయి. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు భారత్ బాక్సర్లు లవ్లీనా బొర్గోహెయిన్, ప్రీతి, నరేందర్‌లు ఆయా విభాగాల్లో ఇప్పటికే పతకాలు ఖాయం చేసుకున్నారు. బ్యాడ్మింటన్ మెన్స్ విభాగంలో భారత్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ దక్షిణ కొరియా ఆటగాడు 'ఛో'ని ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఫైనల్‌లో చైనా ఆటగాడిని ఢీ కొట్టనున్నాడు.

# ఆ రెండు మండలాల్లో అందరికీ దళితబంధు





**మొదటిపేజీ తరువాయి**

ఇచ్చారు. అప్పుడే బోనకల్లు మండలంలో కూడా దళితబంధు అందరికీ ఇస్తామని కేసీఆర్ చెప్పారు. ఇంతకు ముందే సీఎం కేసీఆర్‌తో ఈ విషయం మాట్లాడాము. సత్తుపల్లి, బోనకల్లులోని అన్ని ఎస్సీ కుటుంబాలకు దళిత బంధు వెంటనే మంజూరు చేస్తామని మాట ఇచ్చినట్లు మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ రెండు మండలాల్లో వెంటనే దళిత బంధు లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చినట్లు కేటీఆర్ వివరించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జరిగిన ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్తుపల్లిలోని ఎన్టీఆర్ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వమని కోరారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సత్తుపల్లి నియోజకవర్గంలో సాగు, తాగు నీటి బాధ తప్పుతుందని కేటీఆర్ చెప్పారు. ఆనాడు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటింది ఎన్టీ ఆర్ అయితే.. ఇప్పుడు తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది మన కేసీఆర్ అని అన్నారు. అందరూ తప్పకుండా కారు గుర్తుకు ఓటేసి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించడమే కాకుండా.. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

**పొంగులేటి, తుమ్మలపై విమర్శలు..**

ఒక వ్యక్తి ఓడిపోతే పిలిచి మంత్రి పదవి ఇచ్చి, పార్టీలో సముచిత స్థానం ఇస్తే.. ఇప్పుడు బయటకు వెళ్లి సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని తుమ్మలపై మండిపడ్డారు. ఇంకో వ్యక్తి కేసీఆర్‌ను దేవుడని పొగిడి.. ఇప్పుడు బయటకు వెళ్లి కేసీఆర్ దుర్మార్గుడని ప్రచారం చేస్తున్నారని పొంగులేటిని ఉద్దేశించి అన్నారు. వీరిద్దరు నాయకులు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కేసీఆర్ దేవుడిలా కనపడ్డాడు. కానీ ఇప్పుడు తమ సొంత ప్రయోజనాల కోసం బయటకు వెళ్లి.. కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. వీరిద్దరూ సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన వారే.. ఇప్పుడు కర్ణాటక నుంచి వచ్చే డబ్బుల మూటలు పట్టుకొని వచ్చి, ప్రజలకు పంచి గెలవాలని కుట్రలు పన్నుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని.. పని చేసే నాయకుడైన సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీవి అన్నీ దింపుడు కల్లం ఆశలని చెప్పుకొచ్చారు. చచ్చిపోయిన కాంగ్రెస్ పార్టీని బతికించడానికే ఆరు గ్యారెంటీలని చెబుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చనిపోయిన వ్యక్తి లేస్తాడేమో అని చెవుల్లో కొన్ని మంత్రాలు చదువుతారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను బతికించడానికి ఆరు గ్యారెంటీలని చదువుతున్నారని చెప్పారు. తెలంగాణకు గ్యారెంటీ, వారెంటీ కేసీఆర్ మాత్రమే అని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు, నీళ్లు ఉండవు.. మళ్లీ అప్పటి చీకటి రోజుల్లోకే వెళ్లాల్సి వస్తుందని చెప్పారు.

**ఆశావర్కర్లు ఆలోచించుకోవాలి..**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ఆశా వర్కర్లకు ఎక్కువగా గౌరవ వేతనాలు ఇస్తున్నామని కేటీఆర్ చెప్పారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేశారు. ఆరోగ్య కార్తకర్తల సేవలను సీఎం కేసీఆర్ మరువలేదని అన్నారు. ఇక అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు మోడీ ప్రభుత్వం తమ వాటా ఇవ్వకపోయినా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం సొంత నిధులు వెచ్చించి వారికి జీతాలు ఇస్తున్నదని అన్నారు. ఈ రోజు సమ్మె చేస్తున్న మీరు ఈ విషయంపై మరోసారి ఆలోచించుకోవాలని అన్నారు. రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే.. అప్పుడు మరింత మెరుగైన జీతాలు వస్తాయని కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ వచ్చిన తర్వాత 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే. చాలా మంది సత్తుపల్లిని కూడా జిల్లా చేయమని కోరుతున్నారు. కేసీఆర్ మరో సారి సీఎం కాగానే ఆ డిమాండును కూడా తప్పకుండా పరిశీలిస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో 'బీసీ' సీట్లపై క్లారిటీ!

- మల్లిఖార్జునఖర్గేను కలిసిన కాంగ్రెస్ బీసీ నేతలు
- తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తిన నేతలు
- అసెంబ్లీ టికెట్ల విషయంలో అన్యాయం చేయొద్దు
- ఓబీసీ నేతలకు అధిక శాతం టికెట్లు కేటాయించాలి
- కాంగ్రెస్ అధిష్ఠానం పూర్తి న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉంది
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- మాజీ ఎంపీ మధుయాష్కీ వెల్లడి



**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ కాంగ్రెస్ బీసీ ముఖ్యనేతలు దేశ రాజధానిలో బిజీగా గడుపుతున్నారు. శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో సమవేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీలకు వీలైనన్ని ఎక్కువ స్థానాలు ఇవ్వాలని కోరారు. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నేతలు గొంతెత్తారు. అసెంబ్లీ టికెట్ల విషయంలో కూడా అన్యాయం చేయొద్దని మల్లిఖార్జున ఖర్గేకు విన్నవించారు. ఈ భేటీపై మాజీ ఎంపీ మధుయాష్కీ(Madhuyashki) మీడియాకు వివరాలు తెలిపారు.

**అధిష్ఠానం అన్యాయం చెయ్యదు**

''తెలంగాణలో ఓబీసీ నేతల సమస్యలను ఖర్గేకు వివరించాము. మల్లిఖార్జున ఖర్గే సానుకూలంగా స్పందించారు.అసెంబ్లీ ఎన్నికల్లో సరైన సామాజిక సమతుల్యం పాటిస్తూ తెలంగాణలో ఓబీసీ నేతలకు అధిర శాతం టికెట్లు కేటాయించాలని ఖర్గే దృష్టికి తీసుకువచ్చాం. నేతలు ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖర్గే హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. మల్లిఖార్జున ఖర్గేతో సమావేశంలో ఆయన ఇచ్చిన హామీపట్ల సంతృప్తి చెందాము. మాకు కాంగ్రెస్ అధిష్ఠానం పూర్తి న్యాయం చేస్తుందన్న నమ్మకం ఏర్పడింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం. అధిష్టానం అన్యాయం చెయ్యదు. పార్టీ విజయానికి కష్టపడి పనిచేస్తాము. తెలంగాణ వ్యవహారాలపై ఖర్గేకు పూర్తి అవగాహన ఉంది'' అని మధుయాష్కీ పేర్కొన్నారు.

**కాంగ్రెస్ బీసీ నేతల్లో అసంతృప్తి**

ఈ ఏడాది చివర్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను వెతికే పనిలో పడ్డాయి. త్వరలోనే తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటిస్తాయని చెప్పాయి. ఈ నేపథ్యంలో టీ కాంగ్రెస్ బీసీ నేతల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. 119 ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో తమ వాటా లెక్కెంతో తేల్చాలని కాంగ్రెస్ బీసీ నేతలు పట్టుబట్టడం చర్చనీయాంగా మారింది.

**34 సీట్లైనా ఇస్తారా?**

ఢిల్లీ పర్యటనకు ముందు హైదరాబాద్లో పలు దఫాలుగా సమావేశమైన బీసీ నేతలు 54 శాతం ఓటర్లు తమ బీసీలే ఉన్నారని.. కనీసం 45 నుంచి 48 సీట్లు తమకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అయితే అంతకుముందే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీసీలకు 34 సీట్లు తప్పకుండా కేటాయిస్తామని బహిరంగంగానే ప్రకటించారు. కానీ సర్వేలంటూ, గెలుపు గుర్రాలంటూ, ఇతరత్రా కారణాలు చూపుతూ తమకు కనీసం 34 సీట్లైనా ఇచ్చే వాతావరణం కనిపించకపోవడంతో బీసీ నేతలు అసంతృప్తితో ఢిల్లీ బాట పట్టారు.

# ఎన్నికల నిర్వహణకు రెడీ

- విస్తృతస్థాయి ఏర్పాట్లు చేస్తున్నాం
- తెలంగాణలో 10 గుర్తింపుపొందిన పార్టీలు
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్



**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణలో షెడ్యూల్ ప్రకారం శాసనసభ ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధంగా ఉన్నామని, ఇందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్‌వ్యాఖ్యానించారు. శనివారం నాడు ఏబీఎన్‌తో సీఈఓ వికాస్‌రాజ్ మాట్లాడుతూ...''కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణలో ఎప్పుడు షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. అక్టోబర్ 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేంద్ర ఎన్నికల అధికారులు హైదరాబాద్‌లో పలు కేంద్రాలను సందర్శిస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలు , ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, సీనియర్ అధికారులతో స్పెషల్ డ్రైవ్ ఉంటుంది. ఎన్నికల నిర్వహణ, ఇతరత్రా అంశాలపై సీఎస్, డీజీపీలతో సమావేశం నిర్వహిస్తారు. మొదటి రోజు అన్ని రాజకీయ పార్టీలతో సెంట్రల్ టీం సమావేశం ఉంటుంది. తెలంగాణలో పది గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. పార్టీలన్నీ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పొలిటికల్ పార్టీలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సీఈసీ దృష్టికి తీసుకెళ్లవచ్చు. తెలంగాణలో 3.70 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 8లక్షల బోగస్ ఓట్లను గుర్తించాం. 20 లక్షల మందికి పైగా కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకొన్నారు'' అని సీఈఓ వికాస్‌రాజ్ పేర్కొన్నారు.



# దినేశ్ కుటుంబానికి అండగా ఉంటాం

- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి
- చనిపోయిన కార్యకర్త మృతదేహానికి నివాళి

**పాలకుర్తి, విశాల భారతి:**
పాలకుర్తి నియోజకవర్గ రాయపర్తి మండలం ఊక్కల్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నరసింహుల దినేశ్ గణేశ్‌నిమజ్జనంలో ప్రమాదవశాత్తు గాయపడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం చనిపోయాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దినేశ్‌భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దినేశ్‌కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా 'మోత మోగిద్దాం'

- మోత మోగించిన టీటీడీపీ చీఫ్‌కాసాని జ్ఞానేశ్వర్

విశాల భారతి, హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా కేసులు పెట్టి జైలులో ఉంచిన ఆంధ్రప్రదేశ్ వైసీపీ ప్రభుత్వానికి నిరసనగా.. తెలుగుదేశం పార్టీ 'మోత మోగిద్దాం' అనే కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. ఈ మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో.. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ ఎదురుగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అప్రజాస్వామ్య పాలనకు వ్యతిరేకంగా"మోత మోగించారు'. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ, పనబాక లక్ష్మి,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కిలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, జివిజి నాయుడు, షేక్ ఆరిఫ్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాసులు నాయుడు, సూర్యదేవర లత, రాష్ట్ర పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కె. గోపి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు హబీబ్ మహ్మద్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు పెద్దోజు రవీంద్రాచారి, మందూరి సాంబశివరావు, భిక్షపతి ముదిరాజ్, సుభాషిణి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీశైలం మహానంది, తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరెడ్డి,పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి విజిల్స్ వేస్తూ..డప్పు మోగించడం తదితర శబ్దాలు చేస్తూ చంద్రబాబు నాయుడు కి సంఘీభావంగా తమ నిరసన తెలిపారు.



# ఇళ్ల విక్రయాల్లో ఆల్‌టైమ్ హైరికార్డ్



## హైదరాబాద్‌లోనూ క్రమంగా పెరుగుతున్న హౌజింగ్ అమ్మకాలు

## అన్ని నగరాల్లోనూ పెరుగుతున్న కొనుగోళ్లు

## హైదరాబాద్ అనుకూలతలతో గతేడాది కంటే ఎక్కువ అమ్మకాలు

**విశాలభారతి, హైదరాబాద్ :**

దేశంలో అన్ని మెట్రో నగరాల్లో రియల్ అమ్మకాలు జోరందుకున్నాయి. అయితే హైదరాబాద్ ఉన్న మెరుగైన మౌలిక వసతులు, అంతకు మించిన పర్యావరణ అనుకూలతలు, పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్‌తోపాటు అంతర్జాతీయ పెట్టుబడులతో రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకుపోతుందని మరోసారి వెల్లడైంది. దేశంలోని ఏడు ప్రధాన మెట్రో నగరాల్లో జరిగిన క్రయవిక్రయాలను అంచనా వేయగా... హైదరాబాద్‌తో పాటు అన్ని మెట్రో నగరాల్లో హౌజింగ్ సెగ్మెంట్ అమ్మకాలు క్రమంగా పెరిగినట్లుగా తేలింది. ఈ ఏడాది జూలైసెప్టెంబర్ మధ్య కాలంలో ఇండ్ల విక్రయాలు భారీగా పెరిగి ఆల్ టైం రికార్డు నమోదు చేసినట్లుగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ నివేదిక పేర్కొంది. స్థిరమైన మార్టిగేజ్ రేట్లు, భారీ డిమాండ్ కారణంగా అన్ని నగరాల్లో ఈ స్థాయిలో విక్రయాలు జరిగాయని, జూలైసెప్టెంబర్ కాలంలో ఏడు ప్రధాన నగరాల్లో గృహాల విక్రయాలు గతేడాది కంటే 36 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 1,20,280 యూనిట్లకు చేరుకున్నట్లుగా నివేదిక స్పష్టం చేసింది. ఇందులో హైదరాబాద్ కూడా అన్ని మెట్రో నగరాల కంటే ధీటుగా ఉన్నాయని వెల్లడించింది.

అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఇండిపెండెంట్ ఫ్లోర్‌ల విక్రయాలతో అన్ని నగరాల్లో రెసిడెన్షియల్ ప్రాజెక్టుల క్రయవిక్రయాలను అధ్యయనం చేసింది. ఇందులో ఓపెన్ ప్లాట్లను చేర్చకుండానే రెసిడెన్షియల్ సెగ్మెంట్‌లో విక్రయాలను పరిశీలించారు. అనరాక్ నివేదిక ప్రకారం దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో గతేడాదిలో గృహాల విక్రయాలు 88,230 యూనిట్లుగా ఉన్నాయి. ఆయా నగరాల్లోనూ ఇండ్ల ధరలు పెరిగినా అమ్మకాలపై ఏమాత్రం ప్రభావం చూపలేదని నివేదిక ద్వారా వెల్లడైంది.

**పెరుగుతున్న ధరలు...**

దేశవ్యాప్తంగా నిర్మాణ వ్యయం, నిర్మాణ మెటీరియల్ ధరలు పెరగడంతో బిల్డర్లు కూడా ఇండ్ల ధరలను పెంచారు. ఇటీవల నగరంలో చేపట్టిన భూముల వేలం, వరుసగా అంతర్జాతీయ స్థాయి కంపెనీల పెట్టుబడులతో రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యత పెరిగింది. కోకాపేట్ భూముల వేలంలో ఎకరం రూ. వంద కోట్లకు ప్రభుత్వమే విక్రయించడంతో దేశవ్యాప్తంగా భూముల ధరలు చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ధరలు కూడా అన్ని మెట్రో నగరాల్లో పెరిగినట్లుగా తాజా అధ్యయనంలోనూ వెల్లడైంది. ఈ ఏడాది జులైసెప్టెంబర్ కాలంలో ఏడు నగరాల్లో సగటు గృహాల ధరలు ఏటా 11 శాతం పెరిగాయి. హైదరాబాద్‌లో ఏటా జులైసెప్టెంబర్ కాలంలో ఇళ్ల ధరల సగటు పెరుగుదల అత్యధికంగా 18శాతం నమోదైనట్లుగా స్పష్టమైంది. అయినా కూడా ఇండ్ల విక్రయాలు పెరిగినట్లుగా తెలిసింది.

**పుంజుకున్న అమ్మకాలు**

ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, పూణే, చెన్నయ్, కోల్‌కతా వంటి మెట్రో నగరాల కంటే హైదరాబాద్‌లోనే అత్యధికంగా విక్రయాలు జరిగినట్లుగా తాజా నివేదికలో తేలింది. ఇతర నగరాల కంటే ధరలు అధికంగా పెరిగిన... ఇతర నగరాలతో ధరలను పోల్చిన తక్కువగా ఉండటం, రెంటల్ ఇన్ కం అత్యధికంగా ఉండటమే రెసిడెన్షియల్ సెగ్మెంట్ అమ్మకాలను ప్రభావితం చేసిందని అనరాక్ పేర్కొంది. దీంతో గతేడాది కంటే 41శాతం మేర ఇండ్ల అమ్మకాలు పెరిగినట్లుగా తేలింది. గతేడాదిలో 11650 యూనిట్ల విక్రయాలు జరిగితే... ఈ ఏడాదిలో 16375 యూనిట్లు అమ్ముడైనట్లుగా వెల్లడైంది. అత్యధిక అమ్మకాలు పుణేతోపాటు ముంబై నగరంలో నమోదు కాగా, ఆ తర్వాతి స్థానంలో యూనిట్ల పరంగా వృద్ధి నమోదు చేసుకుందని అనరాక్ పేర్కొంది.

### నగరాల్లో నమోదైన విక్రయాలు

| నగరం | అమ్ముడైన యూనిట్లు | వృద్ధి |
|---|---|---|
| ఢిల్లీ | 15865 | 6శాతం |
| ముంబై | 38500 | 46శాతం |
| పుణే | 22885 | 63శాతం |
| బెంగళూరు | 16395 | 29శాతం |
| హైదరాబాద్ | 16375 | 41శాతం |
| చెన్నయ్ | 4940 | 42శాతం |
| కోల్‌కతా | 5320 | 7శాతం |





**నాలుగో స్థానంలో హైదరాబాద్...**

దేశవ్యాప్తంగా గ్రీన్ బిల్డింగ్ విధానాలను పరిశీలించగా... బెంగుళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో నేషనల్ క్యాపిటల్ రీజియన్ రెండో స్థానాన్ని దక్కించుకుంటే నాలుగో స్థానంలో 15శాతం వాటాతో హైదరాబాద్ కొనసాగుతుంది. మొత్తం 104 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే గ్రీన్ ఆఫీస్ స్పేస్ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండగా... ఇందులో హైదరాబాద్ వాటా సుమారు 10.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని తేలింది. ఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లతో నిర్మించిన ప్రాజెక్టులను విస్తరించడంపై తెలంగాణ ప్రభుత్వం, సీఐఐ-ఐజీబీసీ వంటి సంయుక్తంగా కృషి చేస్తుండటంతో హైదరాబాద్ కేంద్రంగా గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లకు విస్తృతంగా వినియోగంలోకి వస్తున్నాయి. 2019 నుంచి 2023 వరకు దేశంలోని ఆరు నగరాల్లో గ్రీన్ ఆఫీస్ స్పేస్ ప్రాజెక్టుల విస్తీర్ణం 36 శాతం పెరిగి 342 మిలియన్ చదరపు అడుగులకు చేరుకుందని తేలింది.

# గ్రీన్ ఆఫీస్ స్పేస్‌లో హైదరాబాద్ జోరు

## బెంగుళూరు, ఎన్‌సీఆర్‌తో పాటు

## నగరంలో పెరుగుతున్న లభ్యత

## గ్రీన్ ఆఫీస్ స్పేస్‌లో దేశంలోనే నాలుగో స్థానం

**విశాలభారతి, హైదరాబాద్ :**

నిర్మాణ రంగంలో పర్యావరణహితమైన విధి విధానాల అమలుపై ఆదరణ పెరుగుతున్నది. అన్ని నగరాల్లో ఏకో ఫ్రెండ్లీ బిల్డింగ్ నిర్మాణాలకు బిల్డర్లు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో దేశంలో క్రమంగా గ్రీన్ ఆఫీస్ స్పేస్ సెగ్మెంట్ పుంజుకుంటున్నట్లుగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సీబీఆర్ఈ పేర్కొంది. తాజాగా వెల్లడించిన రియల్ ఎస్టేట్ అధ్యయనం ప్రకారం హైదరాబాద్ గ్రీన్ బిల్డింగ్ ఆఫీస్ స్పేస్ ప్రాజెక్టుల నిర్మాణంలో నాలుగో స్థానంలో ఉందని తేలింది. బెంగుళూరు, నేషనల్ క్యాపిటల్ రీజియన్ తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. 2019 నుంచి 2023 నాటికి దేశవ్యాప్తంగా 104 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్ బిల్డింగ్ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చిందని ఈ నివేదిక పేర్కొంది.

సుస్థిరమైన వాతావరణ పరిస్థితులు, తక్కువ ఉద్గారాల ప్రభావం, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం వంటి పర్యావరణహితమైన విధానాలను అమలు చేసే భవనాలను గ్రీన్ బిల్డింగ్‌లుగా పేర్కొంటారు. అయితే ఇటీవల కాలంలో పర్యావరణానికి హాని చేసే కాలుష్య కారకాలను తగ్గించాలనే చర్చ సాగుతోంది. ఈ క్రమంలో గ్రీన్ ఆఫీస్ స్పేస్ ఎక్కువగా వినియోగిస్తుండగా... గ్లోబల్, డొమెస్టిక్ ఎన్విరాన్‌మెంటల్ సోషల్ అండ్ గవర్నెన్స్ రెగ్యులేషన్స్ పై మెరుగైన ఫోకస్ చేసి సుస్థిరమైన నిర్మాణ రంగాన్ని ప్రోత్సాహించాలని బిల్డర్లకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో వాస్తవ, సుస్థిరమైన భవనాలకు డిమాండ్ పెరుగుతుందని వెల్లడైంది.

**గ్రీన్ బిల్డింగ్ ఎలా ఉంటుందంటే...**

ప్రాజెక్టు ప్రారంభ దశ నుంచి నిర్మాణ ప్రాజెక్టుల నుంచి కార్బన్ ఫుట్ ప్రింట్ అంచనా వేయగలిగి ఉండాలి. అదేవిధంగా సుస్థిరమైన భవన నిర్మాణ శైలి, వివిధ ప్రమాణాలకు అనుగుణంగా స్థిరత్వ ధృవీకరణ,పునరుత్పాదక, కర్బన ఉద్గారాల తగ్గింపు, వ్యర్థాల నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగంతోపాటు జీరో వేస్ట్ మేనేజ్ మెంట్ వంటి కార్యాచరణను పకడ్బందీగా అమలు చేస్తే గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులుగా పేర్కొంటారు. వీటి ఆధారంగా అంతర్జాతీయ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని రేటింగ్, సర్టిఫికేషన్ విధానాలను అమలు చేస్తుంటారు.





# నీలం మధుకు మద్దతుగా ఎన్ఎంఆర్ యువసేన మహా పాదయాత్ర

## పటాన్ చెరు నుండి బీరంగూడ గుట్ట ఆలయం వరకు నడిచిన 'నీలం'

**ఉత్సాహంగా వేలాదిగా తరలివచ్చిన బహు 'జనం'**

**పాదయాత్రలో మర్మోగిన 'జై మధన్న' నినాదాలు**

**ఎల్లమ్మ తల్లికి పూజలు, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు,**

**భ్రమరాంబ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరు-విశాలభారతి**

యువనేత నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో శనివారం మహా పాదయాత్ర నిర్వహించారు. పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి బీరంగూర గుట్టలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వరకు నిర్వహించిన పాదయాత్ర వేలాదిమంది బహుజనులు, నీలం మధు అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులతో విజయవంతమైంది. పాదయాత్రలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ కుల సంఘల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ వద్దకు చేరుకున్న తన అభిమానులు, ప్రజలతో నీలం మధు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి నీలం మధు ముదిరాజ్ పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. బీరంగూర గుట్ట వరకు కొనసాగిన పాదయాత్రలో ' జై మధన్న..జై జై మధన్న అంటూ అభిమానులు నీలం మధుకు అనుకూలంగా చేసిన నినాదాలు మార్మోగాయి. ప్రజలకు అభివాదం చేస్తూ నీలం మధు ముందుకు సాగారు. పాదయాత్ర మార్గమధ్యలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, వడ్డే సోదరుల ఆహ్వానం మేరకు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. మైనారిటీ సోదరులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్రగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి చేరుకున్న నీలం మధు ప్రత్యేక పూజలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ అభిమాన నేతకు మద్దతుగా చేపట్టిన మహా పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ కావడంతో నీలం మధు ముదిరాజ్ అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. తనపై అభిమానంతో వేలాదిగా తరలివచ్చి పాదయాత్ర విజయవంతం చేసిన బహుజనులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలందరికీ నీలం మధు ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.



బీరంగూర గుట్ట వరకు కొనసాగిన పాదయాత్రలో ' జై మధన్న..జై జై మధన్న అంటూ అభిమానులు నీలం మధుకు అనుకూలంగా చేసిన నినాదాలు మార్మోగాయి. ప్రజలకు అభివాదం చేస్తూ నీలం మధు ముందుకు సాగారు. పాదయాత్ర మార్గమధ్యలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, వడ్డే సోదరుల ఆహ్వానం మేరకు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. మైనారిటీ సోదరులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్రగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి చేరుకున్న నీలం మధు ప్రత్యేక పూజలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు








- మీ అదరాభిమానం.. దీవెనలు ఉంటే..
- పార్టీ గుర్తులతో పనిలేదు.. సబ్బండ వర్గాల ప్రతినిధిగా పోటీ చేస్తా
- పటాన్ చెరు నియోజకవర్గమంతా 'నీలం మధు' కుటుంబం
- చీమల్ల ఐక్యమత్యంతో కొండ చిలువ పని పడదాం
- త్వరలో నియోజకవర్గమంత పాదయాత్ర చేస్తా
- బహుజనులకు దండం పెడతా.. కాళ్ళు మొక్కుతా
- మహా పాదయాత్రలో నీలం మధు ముదిరాజ్




# ఆశీర్వదించి.. అసెంబ్లీకి పంపండి



**పటాన్ చెరు-విశాలభారతి :**

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే సబ్బండ వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. నీలం మధు అంటే ఒక్కడు కాదు..పటాన్ చెరు నియోజకవర్గమంతా నా కుటుంబం.. నేను బహుజనుల బిడ్డను.. బహుజనులంతా నా కుటుంబ సభ్యులే..అంటూ నీలం మధు ముదిరాజ్ మహా పాదయాత్రలో ప్రసంగించారు. నీలం మధుకు మద్దతుగా శనివారం ఎన్ఎంఆర్యు వసేన అధ్వర్యంలో పటాన్ చెరువు పట్టణం నుండి బీరంగూడ గుట్టలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. వేలాదిగా హాజరైన బహుజనులు అభిమానులు ప్రజల సమక్షంలో నీల మధు ముదిరాజ్ ఉద్వేగ భరితంగా మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటుపడుతూ, బీసీ ఉద్యమన్ని ముందుకు నడిపిస్తామన్నారు. బీసీ బిడ్డ చట్టసభల్లో గొంతు ఎత్తుతనే సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. తనను ఎమ్మెల్యేగా చూడాలనే సంకల్పంతో వేలాది సబ్బండ వర్గాల ప్రజలు తనకు మద్ధతుగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. మహా పాదయాత్రను అడ్డుకోవాలని కొంతమంది నేతలు ఎన్ని కుట్రలు చేసినా, పోలీస్ బలంతో పాదయాత్రను అడ్డుకోవాలని చూసిన ఆ కుట్రలను ఛేదించుకొని తరలి వచ్చారని, ప్రతి ఒక్కరికి జీవితాంతం ఋణపడి ఉంటాను అన్నారు. ఎదుగుదల జీర్ణించుకోలేక కొందరు నేతలు మనల్ని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఐక్యమత్యంతో చలి చీమల్ల ముందుకు కదలి ఆ కొండచిలువల పని పడదామని పిలుపునిచ్చారు. తన ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్న నాయకులకు పది మంది కుటుంబ సభ్యులు ఉంటే తనకు నియోజకవర్గ ప్రజలే కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రైస్తవ, సబ్బండ వర్గాల సత్తా నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర కు శ్రీకారం చూడుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో ప్రతి గడప తొక్కుతానని, ప్రతి ఒక్కరిని కలిసి మద్దతు కూడగట్టడంతో పాటు ప్రజల సమస్యను తెలుసుకుంటానని స్పష్టం చేశారు. జనమే తన బలంగా, బహుజనుల హక్కులే ఎజెండాగా, సబండవర్గాల సమస్యల పరిష్కారమే మేనిఫెస్టోగా ముందుకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తానని ప్రకటించారు. మీ అందరూ వెంట ఉంటే, మీ ఆదరాభిమానాలు ఉంటే పార్టీ గుర్తులతో పనిలేదని, సబండవర్గాల ప్రతినిధిగా పోటీ చేస్తానన్నారు. తనను మీ ఇంటి బిడ్డగా భావిస్తూ పెద్ద మనసుతో తనను ఆశీర్వదించాలని కోరారు. తన మీద నమ్మకంతో వేలాదిగా తరలి వచ్చి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నానని నీలం మధు ముదిరాజ్ అందరి మనసును దోచుకున్నారు.



ఎదుగుదల జీర్ణించుకోలేక కొందరు నేతలు మనల్ని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఐక్యమత్యంతో చలి చీమల్ల ముందుకు కదలి ఆ కొండచిలువల పని పడదామని పిలుపునిచ్చారు. తన ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్న నాయకులకు పది మంది కుటుంబ సభ్యులు ఉంటే తనకు నియోజకవర్గ ప్రజలే కుటుంబ సభ్యులని పేర్కొన్నారు.





# మల్లికార్జున్ మృతి బాధాకరం

**నడిగూడెం, విశాలభారతి:**నడిగూడెం మండల ఆంధ్ర జ్యోతి పత్రికా విలేఖరి చాపల శ్రీహరి సోదరుడు, కోదాడ వ్యవసాయ అధికారి కార్యాలయంలో సబార్డినేటర్ గా పనిచేస్తున్న చాపల మల్లికార్జున్ అకాల మరణం ఎంతో బాధాకరమని నడిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మల్లికార్జున్ దిశదినకర్మ లో పాత్రికేయులతో కలిసి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎండి అఫ్జల్, మహేష్, వీరాంజనేయులు, శ్రీహరి, బాలకృష్ణ, రాంబాబు, ఉపేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో 5వ విడత స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని అన్ని ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల అక్టోబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని నేరుగా దరఖాస్తు ఫారం తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 9వ తేదీ న ఐటీఐ కి వచ్చి సీటు పొందవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే సీటు కేటాయించిన వారికి ఈ అవకాశం ఉండదన్నారు.




# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు 9 గేట్లు ఎత్తివేత

**బాల్కొండ, విశాల భారతి:** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దింతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి గోదావరిలోకి నీటీని వదిలారు. ప్రాజెక్టులోకి నీటి ఉద్రిక్త పెరగడంతో 9 గేట్లు ఎత్తి దిగువ గేట్లు ద్వారా 28,080 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ మొత్తం ఇన్ ఫ్లో 49,398 వేల క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 9 గేట్లు నుండి 28,080 వేల క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ ద్వారా 5,500, లక్ష్మి కెనాల్ నుండి 200, సరస్వతి కెనాల్ ద్వారా 300, కాకతీయ కెనాల్ నుండి 2,500, మిషన్ భగీరథ 152, ఎఫ్ ఎఫ్ కెనాల్ నుండి 12,000, ఎవపరేషన్ గేట్ ద్వారా 666 క్యూసెక్కుల నీరు మొత్తం 49,398 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00 ఫీట్లు (90.31 టీఎంసీలు) కాగా శనివారం సాయంత్రం వరకు 1091.00 ఫీట్లు(90.31 టీఎంసీలు) పూర్తి స్థాయికి చేరుకున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.



# నూతన ప్రధానోపాధ్యాయులకు సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్, ఆలూరు మండలానికి బదిలీల్లో భాగంగా విచ్చేసినటువంటి ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరఫున శనివారం విద్యా వనరుల కేంద్రంలో ఆహ్వాన కార్యక్రమం ఎంఈఓ రాజగంగారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన హెచ్ఎం లువనజా రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ఆర్మూర్, ఎం శ్రీనివాస్ జెడ్పి హెచ్ఎస్ పెర్కిట్, జి నారాయణ, జెడ్పిహెచ్ఎస్ సర్బ్రిర్యల్, చేతనకుమారి జడ్పిహెచ్ఎస్ చేపూర్, ఎం నరేందర్ జెడ్పిహెచ్ఎస్ ఆలూరు, పండరి జడ్పిహెచ్ఎస్ మచ్చర్ల, ఇందిరా జెడ్పిహెచ్ఎస్ గోవింద్ పెట్, రమణారెడ్డి జడ్పిహెచ్ఎస్ రామచంద్ర పల్లి, దృపద్ కుమార్ జడ్పిహెచ్ఎస్ గుత్ప, నాగరాజు జడ్.పి.హెచ్.ఎస్ కాల్లేద కళ్లెడలకు వచ్చారు. వీరికి మండల విద్యాశాఖ తరపున ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజ గంగారాం మాట్లాడుతూ విద్యాశాఖలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘుల బాధ్యులు, అందరూ సమన్వయంతో పనిచేస్తూ ఆర్మూర్లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నమ్మకాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి వెంకట్ నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో పర్యటించిన చైర్మన్ రూబీన నజీబ్



**నారాయణఖేడ్, విశారభారతి:**నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ స్కూల్ వద్ద మురుగు కాలువలో చెత్త చెదారం పెరుకుపోవడంతో, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ రూబీన నజీబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం పర్యవేక్షించి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని కాలని వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి ప్రజలందరికీ అండగా నేనుంటా

- ఈసారి బరిలో విద్యావంతుడు
- ఇటు వైద్యుడిగా, అటు సేవకుడిగా సేవలు
- సంతోష్ అన్నకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





**మణుగూరు, విశాల భారతి :** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలోకాంగ్రెస్ కు విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలు విశ్లేషణలు చెబుతున్నాయి, ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ కూడా విశ్వాసం వ్యక్తం చేస్తోంది, ఇలాంటి పరిస్థితుల్లో గెలిచేందుకు ఉన్న అవకాశాలను ఏమాత్రం వదులుకునేందుకు సిద్ధంగా లేదు. అందుకే ఎన్నో వడపోతల అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ఎంతో పగడ్బందీగా రూపొందిస్తోంది, కాంగ్రెస్ లోకి వలసలు, చేరికలు పెరుగుతుండడం కూడా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఉపయోగపడుతోంది. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలకి మరి కొద్ది రోజులే ఉండడంతో ప్రధాన పార్టీలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇప్పటికే రేగా కాంతారావు పేరును ప్రకటించడం తెలిసిందే, ఇక కాంగ్రెస్ పార్టీలోపినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో యువ నాయకుడు ఈ నవతరానికి నాయకుడు, విద్యావంతుడు అయన చందా సంతోష్ కుమార్ తనదైన శైలిలో దూసుకెళుతున్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా విపరీతమైన ఆదరణ కలిగి ఉండి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఇటు వైద్యుడిగా సేవకుడిగా తన సేవలను కొనసాగిస్తున్నారు. డాక్టర్ సంతోష్ కుమార్ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి వైద్యుడిగా సేవలు అందించి 2013లో రాజకీయ అరంగేట్రం చేశారు, సంతోష్ కుమార్ రాకతో కాంగ్రెస్ పార్టీలో నయా జోష్ నెలకొంది. టీపీసీసీ సభ్యులు డాక్టర్ సంతోష్ కుమార్ గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో పల్లెల్లోకి వెళ్లి విస్తృతంగా తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు, అవకాశం ఇవ్వండి ప్రజలందరికీ అండగా నేనుంటాను అంటున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా అమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని, సొంత ఇల్లు లేని ప్రతి పేద వానికి న్యాయం జరగాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు వివరిస్తూ నిత్యం ప్రజల మధ్య, ప్రజల కోసం, ప్రజలతోనే ఉంటున్నారు. పినపాక నియోజకవర్గం లో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన రేగా కాంతారావును 20 వేల అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్న నియోజకవర్గం ప్రజలు పినపాకలో కాంగ్రెస్ పార్టీ ఎంత బలం ఉందో మెజార్టీతోనే అర్థమవుతుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ టి పి సి సి సభ్యులు డా.చందా సంతోష్ కుమార్ కి ఇస్తే ప్రజల దీవెనలతో గెలుస్తాను అంటూ ధీమాతో ఉన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ఆదరణ కలిగి ఉండి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ఇటు వైద్యుడిగా, సేవకుడిగా తన సేవలను కొనసాగిస్తున్నారు. ప్రజల్లోకి పార్టీ గుర్తును, సంక్షేమ పథకాలను, తెలియజేస్తూ సత్యం, ధర్మం, పినపాక నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజల కోసం చేసే సేవలు అమోఘం అని అధికారంలో లేకపోయినా ఇలాంటి సేవలు చేసే వారికి టిక్కెట్ ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పినపాక నియోజకవర్గం ప్రజలు ఆయన వైపే మొగ్గు చూపుతున్నారు. పార్టీ కి సంబంధించిన కార్యకలాపాలను తనదైన శైలిలో ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లడానికి తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, కాంగ్రెస్ పెద్దల అధిష్టానం అండతో పార్టీ అభ్యర్థిగా రేసులో ముందున్నారు. రేగా కాంతారావు, పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ ప్రజలని ఎలా మోసం చేశారో, వాళ్లు వారి స్వార్థం కోసం ఎన్ని పార్టీలు మారారో నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ఈసారి బరిలో చందా సంతోష్ కుమార్ ఉంటే గెలుపు నల్లేరు మీద నడకేనని పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితులలో పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమర్ధవంతుడైన నాయకుడు విద్యావంతుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్ కి టికెట్ ఇస్తే గెలుపు ఖాయమేనని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారు. చందా సంతోష్ అన్ననే ఎమ్మెల్యే అనే నినాదం పినపాక నియోజకవర్గం లో మార్మోగుతుంది, ప్రచారంలో పక్కా వ్యూహాలతో ముందుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు, నియోజకవర్గంలో చందా సంతోష్ అన్న వెంట జనం ఫాలోయింగ్ చూస్తుంటే, ఈసారి నియోజకవర్గంలో ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయిని రాజకీయ విశ్లేషకులు మాట్లాడుకోవడం చర్చ నీయాశంగా మారింది, చందా సంతోష్ కుమార్ జనంలోకి దూసుకుపోతుండడంతో అధికార పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి, ఏది ఏమైనప్పటికీ పినపాక ఏరియాలో సంతోష్ కుమార్ నిత్యం జనం మధ్య ఉంటూ వారి సమస్యల కోసం వారి అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం, అనేక పోరాటాలలో పాల్గొంటూ అధికార పార్టీని ప్రశ్నిస్తూ ప్రజలకు న్యాయం చేకూరేలా చేస్తున్నారు, నిత్యం ఆయన ఏదో ఒక కార్యక్రమానికి హాజరవడంతో ఆయన అభిమానులు అక్కడికి చేరి హడావిడి చేయడంతో పాటు ఆయనకు నీరాజనాలు పలుకుతున్నారు, దీంతో రానున్న ఎన్నికల్లో చందా సంతోష్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, పినపాకలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో నిరూపిస్తామని నియోజకవర్గం ప్రజలు చెబుతున్నారు.



# వినాయకుడి లడ్డూని దక్కించుకున్న సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, విశాలభారతి :**చిట్యాల పట్టణంలో 10వ వార్డులోని యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి ఏకాదశ ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలంపాటలో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు రూ.40,116 లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ లు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులను సన్మానించి లడ్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, యువశక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్, మోర్తాడ్ మండలాలకు చెందిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ మధుశేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, కోటపాటి నరసింహనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. వేల్పూర్ మండలం స్పైస్ పార్క్ లో టర్మరిక్ పసుపు యూనిట్ (39.75 లక్షలతో) ఏర్పాటు శంకుస్థాపన, అమీనాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ 20 లక్షలతో, బిటి రోడ్ రిన్వల్ అమీనాపూర్ నుండి లక్కోరా 82 లక్షలతో, వేల్పూర్ లో ఎన్ హెచ్ 16 నుండి భీంగల్ వయా వేల్పూర్ రోడ్ (4/8,6/2 కి.మీ)పై 1.90 కోట్లతో మైనర్ బ్రిడ్జ్ పనుల శంకుస్థాపన, నూతన హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షలతో మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలో ధర్మోరా వన్నెల్ బి బిటి రోడ్ రినవల్ పనుల శంకుస్థాపన 1.50 కోట్లతో, పాలెం ధర్మోరా రోడ్ పనుల శంకుస్థాపన 1.20 కోట్లతో, దోన్కల్ గ్రామంలో దోన్కల్ నుండి పోచంపల్లి వయా వడ్డెర కాలనీ రోడ్ పై స్లాబ్ కల్వర్టు 1.30 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతున్నదని అన్నారు. అందులో భాగంగా మంత్రి వేముల ఆదేశాల మేరకు వేల్పూర్, మోర్తాడ్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని చెప్పారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో బాల్కొండ నియోజకవర్గం లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని వారు పేర్కొన్నారు. ఓటు రూపంలో నియోజకవర్గ ప్రజలు ఆయనకు కృతజ్ఞత తెలపాలని నేతలు పిలుపునచ్చారు.



# ఘనంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

- సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతిగౌడ్

**సైదాపూర్, విశాల భారతి:**హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను సోమారం సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమారం పాపన్న చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుశీల మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సోమేశ్వర దేవాలయం లో పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి తినుబండారాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు పెరుమాండ్ల సురేష్ గౌడ్, సర్వాయి పాపన్న, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పైడిమల్ల తిరుపతి గౌడ్, యూత్ అధ్యక్షులు ఏనమల్ల రమేష్, పసికే మోహన్ రెడ్డి, పాకాల రమేష్ గౌడ్, వార్డు సభ్యులు మహేందర్ గౌడ్, కాశపగ సదానందం రాజు, కుమారస్వామీ, కెక్కర్ల మొగిలి గౌడ్, కందుల అంజి, కాశపాక ఎల్లయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# పుట్టినరోజు వేడుకల్లో సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండలం రుద్రారం చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కుమారుడు ఆయుక్త్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలో పట్లోల సంజీవ రెడ్డి పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కేక్ కటింగ్ చేయించి శాలువాతో సన్మానం చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల లోకేష్ రెడ్డి, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# స్టార్ యూత్ ఆధ్వర్యంలో లడ్డువేలం

**ఆమనగల్లు, విశాలభారతి:** ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో న్యాలపట్ల కృష్ణా రెడ్డి అరవై ఆరువేల రూపాయలుకు పాడి లడ్డును దక్కించుకున్నారు. యూత్ సభ్యులు కృష్ణారెడ్డిని సన్మానించి లడ్డూను వారికి అందజేశారు. రెండవ లడ్డు విజయ్ నలభై రెండు వేలకు దక్కించుకున్నారు

# కైతీ లంబాడీ యువకుల అరెస్టును ఖండిస్తున్నా



**నారాయణఖేడ్, విశాల భారతి**:కామారెడ్డి ఏక్తా యాత్రకు వెళ్తున్న మధుర కైతి లంబాడి గిరిజన యువకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవరి సంగప్ప ఖండించారు. అరెస్ట్ చేసిన గిరిజన బిడ్డలందరినీ రిలీజ్ చేయాలని సంగప్ప డిమాండ్ చేశారు.

# 100 పడకల ఆసుపత్రి కోసం దీక్షలు



**ఆమనగల్లు, విశాల భారతి:** కడ్తాల్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీయువజనవిభాగంఆధ్వర్యంలోశనివారంరిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. కడ్తాల్ కొత్త మండలంగా ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. నూతనంగా ఏర్పాటైన మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిని, జూనియర్ కలశాలను ఏర్పాటుపై స్థానిక నాయకులు తమకు ఏమి సంబంధం లేనట్టు నిద్రపోతున్నారని విమర్శించారు. కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మోసాపురితమైన హామీలతో రెండుసార్లు గద్దనేక్కి ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాలుగా పబ్బం గడిపిన కెసిఆర్, ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అదికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు బీచ్య నాయక్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కొఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, ఎస్సీ సెల్ మరియు మైనార్టీ సెల్ అశోక్, ఈక్బాల్ పాషా, రాంచందర్ నాయక్, మలే మల్లేష్, అజ్గార్అలి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, టౌన్ అధ్యక్షుడు భానుకిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యామ రాజేష్, బోసు రవి, తులసి రాం, రాజెందర్, రమేష్, పాండు, ప్రవీణ్, వంశి, చందు గంజి, రామకృష్ణ, బాలకృష్ణ, రంగా, శ్రీను, ఇద్రిస్, విజయ్ రాథోడ్, సురేష్, నర్సింహా, మహేష్, శ్రీకాంత్, సెవ్యా, మల్లేష్, సత్యం, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ విడత దళితబంధు సదస్సులో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ రెండవ విడత దళిత బంధు పథకం అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సి సోదరులు ఎవరూ అధైర్యపడవద్దని విడతల వారిగా ప్రతి ఒక్కరికీ దళిత బంధు పథకాన్ని అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఎంపికైన లబ్ధిదారులు ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఒకే విధమైన పథకాన్ని ఎంచుకోకుండా , పండ్ల తోటలు వంటి లాభాపేక్షమైన పథకాలని ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, జిల్లా ఈడీ రామాచారి, ఎంపీపీ లు, జెడ్పిటిసిలు, రైతుబంధు అధ్యక్షులు, పార్టీ ప్రెసిడెంట్ లు, సర్పంచులు, ఎంపిటిసిలు, దళితబంధు పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీలోని శాంతి నగర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకున్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరసిద్ధి వినాయకుని చల్లని చూపులు, దైవ కృప, కటాక్షం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సంధర్భంగా కాలనీ వాసులు రాఘవేందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబానికి పరామర్శ

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పసుల సునీత రాణి కుటుంబ సభ్యులను, ఆమె భర్త మహేష్, న్యాయవాది సురేశ్ లను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి కొయ్యల ఏమాజి పరామర్శించారు. ఇటీవల ఆమె మామ అనారోగ్యంతో చనిపోయారు. శనివారం రోజున ఏమాజితో పాటు బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, శ్రావణ్ కుమార్, ప్రభాకర్, నర్సింగ్, నవీన్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ర్యాలీ విజయవంతం

- **గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పైలమల్ల తిరుపతి గౌడ్**

**సైదాపూర్, విశాల భారతి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. బహుజన వీరుడు.. రజాకార్లను తరిమికొట్టిన ధిరుడు.. గోల్కొండ కిల ఏలిన రాజు.. సర్దార్ సర్వాయి పాపన్న అని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పైడిమల్ల తిరుపతి గౌడ్ అన్నారు. అతని ఆశయాలను చిహ్నాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. మైనింగ్ మాఫియాను తరిమి కొట్టి కొమ్ము గుట్టను కాపాడుకోవాల్సిన బాధ్యత మనది అని అన్నారు. హుజరాబాద్ లో జరిగే భారీ ర్యాలీని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరగొని పెంటయ్యగౌడ్ పిలుపుమేరకు మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది ర్యాలీనీ విజయవంతం చేశామని చెప్పారు. కార్యక్రమంలో వీరగోని సమ్మయ్య గౌడ్, దాసరాపు సదానందం, పెరుమాండ్ల రాజబాబు గౌడ్, పైడుమల్ల కుమార్ స్వామి గౌడ్, ధనికెన వేణుగోపాల్ గౌడ్, వీరగోని మహేందర్ గౌడ్, వీరగోని రాజు గౌడ్, గొట్టిపర్తి కుమార్ గౌడ్, కాశపాక సదానందం, గాజుల సుధాకర్, మోలుగురి శ్రీనివాస్, కాషాపాక ఎల్లయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మేల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గనికి చెందిన ముగ్గురు ఆరోగ్యం బాగాలేక ప్రైవేటు దవాఖానలో చికిత్స చేసుకొని ఆర్థిక ఇబ్బందులకు గురి అవ్వగా.. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఏ. రుక్మిణి భర్త లక్ష్మణ్, తుర్కపల్లికి 26500 జనబాయి బర్త గుండప్ప, చౌకంపల్లి 15,000 లక్ష్మయ్య తండ్రి మొగులయ్య, గోసాయిపల్లి 38,000 చెక్కులను మంజూరు చేయించి ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి నేడు వారికి అందజేసి ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేష్ పాల్గొన్నారు .



## అంగన్వాడి ఆయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

**నారాయణఖేడ్, విశాల భారతి:** అంగన్వాడీ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఆయమ్మ భర్త బాబు చనిపోతే వారి కుటుంబానికి అంగన్వాడీ టీచర్, ఆయమల తరపున 15 వేల రూపాయలు ఇచ్చారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చిరంజీవి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, అనురాధ, సత్య, భాగ్య, మంజుల, లక్ష్మి, బాచపల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్ ఆయి పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

**ఆమనగల్లు, విశాల భారతి:** గ్రామీణ ప్రాంత క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం సర్వీస్ ఇచ్చి క్రీడలను ప్రారంభించారు. చదువుతోపాటు క్రీడలలో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని.. గ్రామీణ ప్రాంత క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆర్.వి కర్ణన్ కు జన్మదిన శుభాకాంక్షలు

- **అరుంధతి మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్**

నల్గొండ,విశాలభారతి: నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ బంగ్లాలో అరుంధతీయ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కలెక్టర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జిల్లాను అభివృద్ధి పదంలో తీసుకుపోవడంలో జిల్లా కలెక్టర్ ఉందని ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు బాకీ యాదగిరి,ఎం ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, నల్లగొండ జిల్లా అధ్యక్షులు యల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మానవహారంగా నిలబడి నిరసన తెలియజేసిన ఆశ కార్యకర్తలు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు గత ఆరు రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మానవహారంగా నిలబడి నిరసన తెలియజేశారు. ప్రతి నెల జీతం 18 వేల రూపాయల జీతం ఇస్తు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పిట్ల స్వప్న, నిరీక్షణ, కల్యాణి, సుజాత, లావణ్య, సావిత్రి , రమ, సత్య గంగు, లక్ష్మి, లావణ్య,మమత,సుకన్య,కృష్ణవేణి, సుమలత,రుపకల, కవిత,జమున, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాబుకు మద్దతు మోత మోగించిన ఓయూ విద్యార్థులు.

- **ఫాధర్ ఆఫ్ హైదరాబాద్ ఐటీ సీబీన్**
- **తలారి శ్రీను**

**హైదరాబాద్, విశాల భారతి:** చంద్రబాబు రిమాండ్ ను నిరసిస్తూ ఓయూలో శనివారం రాత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు మద్దతుగా 7 నుండి 75 నిమిషాల పాటు " మోత మోగిద్దాం " కార్యక్రమన్ని చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి ( పీహెచ్డీ ),తలారి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్లేట్స్ తో మెత మెగించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు, సీఎం గా చంద్రబాబు నాయుడు చేసిన సేవాలు అభివృద్ధి ఎనలేనిదని అన్నారు. నూతన హైదరాబాద్ నగరానికి అభివృద్ధి చేసిన ఫాధర్ ఆఫ్ హైదరాబాద్ ఐటీ, చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ కుటుంబం అవినీతి చేసి ఉంటే నేడు హైదరాబాద్ ఔట్ స్కట్స్ మిగిలేవా ? వారివి క్రమశిక్షణ గల కుటుంబం పారదర్శకంగా పాలన చేసిన వారిని కొందరు అసభ్యకరంగా విమర్శలు చేయడం రెండు రాష్ట్రల ప్రజలు గమనిస్తున్నారని అహంకారంతో ఉన్న వారికి చంద్రబాబు నాయుడు సానుభూతి పరులు ఓటు తో దిమ్మతిరిగే రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని శ్రీనివాస రావు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ వినోద్, రవి కిరణ్,మహేష్,అనిల్, మహేందర్,వెంకటేష్, ప్రేమ్ కుమార్ ,మధు, సతీష్, దుర్గం వెంకన్న, పిజి, పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.



## 'ఫొటో ఎక్స్‌ఫో' పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఫొటో గ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు బోడపట్ల సతీష్ గౌడ్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో అక్టోబర్ 6 7 8 తేదీల్లో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ నిత్యం రాత్రి వేళలో ప్రోగ్రామ్స్ ఉండటం వలన అనేక ప్రమాదాలకు గురవుతున్నారని వారందరికీ కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వారి కుటుంబ సభ్యులకు కిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్య చికిత్స కోసం హెల్త్ కార్డు ఇస్తామని ఆయన తెలిపారు ఈ కార్డు ద్వారా ఉచితంగా వైద్యం చేయబడుతుందని కేవలం బాధితులు మెడిసిన్ ఖర్చులు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని హెల్త్ కార్డు కావలసినవారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ ఫ్యామిలీ ఫోటోను సెప్టెంబర్ మూడో తారీఖు లోపు అంద చేయాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు బోడపట్ల సతీష్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎల్ ప్రవీణ్ కుమార్, ఎల్ కిషోర్, రమేష్, అశోక్, సందీప్, సులేమాన్, రాజేష్, రాము, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం ,కొలుకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎండీ ఖాసిం, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటయ్య ల ఆధ్వర్యంలో మాచర్ల హరిబాబు, శివ, హరి, ప్రభుదాస్, ప్రవీణ్, కుమార్, యాకస్వామి, మధు, వెంకన్న, కొమురయ్య, అరుణ్, సోమయ్య తదితరులు, తొర్రూరు మండలం, సోమవరపుకుంట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధారావత్ వెంకన్న, కొట్టమ్మ, సమ్మన్న, బానోత్ వెంకన్న, ధరవత్ శ్యామ్ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా,వారికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా సుధాకర్‌నే కొనసాగించాలి

**శాలిగౌరారం, విశాలభారతి :** శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకంపై కొనసాగిన చర్చ ఓ కొలిక్కి వచ్చింది. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మండల వ్యాప్తంగా ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు 170 మంది హాజరైనట్లు అందులో 150 మంది ప్రస్తుత అధ్యక్షులు కొనసాగుతున్న అన్నెబొయిన సుధాకర్ కు మద్దతుగా ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. ఇటీవల డిసిసి అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా సమరం రెడ్డిని నియమించడంతో మండలంలోని 20 మంది



మాత్రమే శనివారం జరిగిన సమావేశంలో మద్దతు ప్రకటించారు దీంతో ముఖ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కూడా రానున్న ఎన్నికల వరకు మండల అధ్యక్షులుగా అన్నేబోయిన సుధాకర్ ని కొనసాగించాలని ఎలాంటి మార్పు లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల వ్యాప్తంగా క్యాడర్ అంత తమవైపే ఉందని కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శాలిగౌరారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మెజార్టీని తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకే నడుచుకుంటానని కార్యకర్తలు అధ్యక్ష పదవి వదులుకో అంటే వదులుకోవడానికి సిద్ధమేనని కానీ ఎన్నికల వరకు కార్యకర్తలు అధ్యక్ష పదవి కొనసాగించాలని కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం వేణుగోపాల్ రెడ్డి, సమరం రెడ్డి నోముల జనార్దన్ యాదవ్ , పరమేష్ ,లింగయ్య ,వెంకటయ్య ,రవి, పాకాల సతీష్ కట్ల కుంట్ల రమేష్‌తో మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**నార్కట్‌పల్లి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్పల్లి మండలం షాపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో 10 లక్షల తో ఎస్సీ కమ్యూనిటీ హాల్ 10 లక్షలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉండి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ కర్నాటి ఉపేందర్, ఎంపిటిసి కనుకు అంజయ్య వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లె తండాను గ్రామ పంచాయతీగా మార్చండి

- మంత్రి ఎర్రబెల్లి కి విజ్ఞప్తి చేసిన ఆ తండా వాసులు

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం, లకావత్ తండా గ్రామ పంచాయతీ శివారు మల్లె తండా ను గ్రామ పంచాయతీగా మార్చాలని *రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తండావాసులు విజ్ఞప్తి చేశారు. వారు శుక్రవారం మంత్రిని కలిశారు.మంత్రిని కలిసిన వారిలో కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, సర్పంచ్ కవిత ఆనంద్, ఉప సర్పంచ్ అజ్మీరా శ్రీను, ఎంపీటీసీ ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లకావత్ లాలూ, తండా ముఖ్యులు, తదితరులు ఉన్నారు.



# కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరావు ప్రత్యేక నిధుల నుంచి నిర్మాణం చేపట్టిన గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడకుల సర్పంచి కారు పోతుల యాదయ్య మాట్లాడుతూ కమ్యూనిటీ భవన నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేసిన మంత్రి దయాకర్ రావుకు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటామని.. పనులను వెంటనే చేపట్టి రెండు నెలలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి,మండల రైతు బంధు నరసింహారెడ్డి, బారాస జిల్లా యువజన నాయకుడు పల్లా సుందర్ రామ్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ బిక్షపతి, తీగల సత్తయ్య, బబ్బూరి యాదగిరి, గొడిశాల మల్లేష్, కారుపోతుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ కు నివాళులు

**చిట్యాల,విశాలభారతి:**వ్యవసాయ రంగం, రైతు అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన హరిత విప్లవ పితామహుడు డా, ఎం.ఎస్. స్వామినాథన్ అని తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు సిపిఎం, రైతు సంఘం మండల కమిటీ ల ఆధ్వర్యంలో స్వామినాథన్ సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వామినాథన్ కమిటీ నివేదిక ద్వారా వ్యవసాయ,రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభించాయని చెప్పారు.ఆహర ఉత్పత్తులు పెరుగుతుండటంతో పాటు కరువు, ఆకలి చావులు నియంత్రించే చర్యలు తీసుకోబడ్డాయని అన్నారు. దేశంలో స్వామి నాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయడమే ప్రభుత్వం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి బుచ్చి రెడ్డి, దేశబోయిన లింగస్వామి, కత్తుల యాదయ్య, బొడ్డు బాబురావు, జిట్ట స్వామి, రమాదేవి,నజీరొద్దీన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన పాలకుర్తి సీఐ

- క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చిన విశ్వేశ్వర్

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ విధి నిర్వహణలో భాగంగా పాలకుర్తి కి వస్తున్న క్రమంలో స్టేషన్ ఘన్ పూర్ వైపు వెళ్తున్నటువంటి ఆటో సముద్రాల స్టేజ్ కి సమీపంలో అదుపుతప్పి బోల్తాపడింది. అదిగమనించిన సిఐ విశ్వేశ్వర్ వెంటనే తన వాహనాన్ని అపి వారి వద్దకు వెళ్లి వారికి మనోధైర్యం కల్పిస్తూ క్షతగాత్రులను హుటా హుటిన 108 కి ఫోన్ చేసి వారిని మెరుగైన వైద్యం కొరకు ఆసుపత్రికి తరలించడం జరిగింది, ఆటోలో ప్రయాణిస్తున్న క్షతగాత్రులను సమయానికి ఆపద నుండి రక్షించిన సిఐ విశ్వేశ్వర్ ను పలువురు శభాష్ పోలీస్ అంటూ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



# కేసీఆర్ హయాంలోనే తండాల రోడ్లకు మహర్దశ

- నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మోతె, విశాల భారతి:** సీఎం కేసీఆర్ హయాంలో గిరిజన తండాల రోడ్లకు మహర్దశ వచ్చిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మోతె మండలం నరసింహాపురం నుండి రంగాపురం తండకు రూ 2.10కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.కోట్లతో నియోజకవర్గంలో తండాలకు బిటి రోడ్లు మంజూరు కావడం జరిగింది అని అయన అన్నారు.రవాణా వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు వేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం బిటి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కండక్టర్ వెంకన్న, తుమ్మ గూడెం ఉపసర్పంచ్ రామచంద్ర ఉప్పమ్మ, నర్సాపురం గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిలో గన్నా సర్వయ్య కృషి చిరస్మరణీయం

- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, విశాల భారతి:**కట్టకొమ్ముగూడెం గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ గా గన్నా సర్వయ్య కృషి చిరస్మరణీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం చిలుకూరు మండలం కట్టకొమ్మలగూడెంలో మాజీ సర్పంచ్ గన్నా సర్వయ్య విగ్రహావిష్కరణను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వయ్య మృతి గ్రామ అభివృద్ధికి తీరని లోటు అని అన్నారు. సర్పంచ్ గా ఉండి గ్రామానికి చేసిన సేవలను స్మరించారు. సర్వయ్య ఆశయ సాధనకు కుటుంబ సభ్యులు కృషి చేయాలన్నారు. సర్వయ్య పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన పేరు కలకాలం నిలపాలన్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు సొసైటీ వైస్ చైర్మన్ పద్మావతి, కుటుంబ సభ్యులు గన్నా శ్యామ్, అశోక్, రమేష్ అమృత, సుంకర సూరయ్య, పాయిలి కోటేశ్వరరావు, సత్యమయ్య, బాలరామాయ్య, వెంకటనారాయణ, బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కొండ సైదయ్య, ఎంపీపీ కవిత, మాజీ జెడ్పిటిసి గన్న చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎంకన్న, నాయకులు బసవయ్య, మండవ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆటపాటలతో స్టూడెంట్లకు చదువు భారం తేలిక

**అశ్వాపురం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ఏమిలి పాఠశాలలో శనివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ఒక్క చదువే కాదు నేర్చుకునేది విజ్ఞానం, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలు లాంటివి కూడా పిల్లల యొక్క చదువు భారాన్ని తేలిక చేస్తాయని, పాఠశాల పరీక్షల సమయంలో ఇలాంటివి నిర్వహించడం వల్ల పిల్లలకు కొంత కాలక్షేపం దొరుకుతుందని, పరీక్షలకు సంసిద్ధత అయ్యే అవకాశం ఉంటుందని అశ్వాపురం ఎమిలీ పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం అన్ని తరగతుల పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి చక్కటి బహుమతులు అందజేసి వారిని అభినందించారు. మా పాఠశాలలో చదువుతోపాటు అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో పొర్లు దండాలతో అంగన్‌వాడీల నిరసన

**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 20 వ రోజుకు చేరుకుంది. శనివారం నాడు సమ్మె లో భాగంగా మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు అశ్వాపురం రామాలయం లో పొర్లు దండాలతో రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని వినూత్న నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నిరసనలలో ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా కండ్లు లేని కాబోజి లెక్క వ్యవరించడం సిగ్గుచేటన్నారు. సమ్మె చేపట్టిన కార్మికులను పిలిచి సమస్యల గురించి చర్చించి సమస్యలను పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని మండిపడ్డారు. సమ్మె చేయడం కార్మికులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం కోసం జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొడ్తూ అంగన్వాడీ లను కించపరిచే విధంగా వ్యవరించడం ఏంటని ప్రశ్నించారు.రాష్ట్రప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకొని అంగన్వాడీ నాయమైన డిమాండ్లను పరిష్కరించే మార్గం చూడాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ కోరేం శ్రీలత, హంసవేణి, రమాదేవి, విజయలక్ష్మి, నాగమణి, కళ్యాణి, విజయ భారతి, ఎ ఐ టి యు సి మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఇనపల్లి పవన్ సాయి, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల గుర్తుగా మేరీ మాటి మేరా దేశ్

**చిట్యాల,విశాలభారతి:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా తపాలా శాఖ వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా "మేరీ మాటి మేరా దేశ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ శ్రీ కె.రఘునాథ స్వామి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం నాడు పేరేపల్లి, ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాల్లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల కుటుంబాలను సందర్శించి, వారు నివసించిన ప్రదేశాలలోని మట్టిని వారి వారసుల నుండి సేకరించారు. ఈ మట్టిని ఢిల్లీ లో ఏర్పాటు చేయబోయే అమృత వాటిక కోసం పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రత్నం పుష్పనర్సింహ్మా, పాలెం మాధవి మల్లేష్, ఎంపీటీసీ పద్మకుమార స్వామి, తపాలా ఇన్స్పెక్టర్ సిహెచ్ రవి, పాఠశాల హెడ్ మాస్టార్లు అంజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, స్థానిక బ్రాంచ్ పోస్టుమాస్టర్లు హరీష్‌కుమార్, రవీందర్, చందన, వాణి, సిబ్బంది పాల్గొన్నారు.





# షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

- మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి , విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బషారత్ ఫంక్షన్ హాల్ లో షహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం దవాఖాన బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి మంత్రి ఎర్రబెల్లి ఏసీపీ రఘుచందర్ వందేమాతరం వ్యవస్థాపకులు రవీందర్ మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటరవీందర్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ" ప్రస్తుత సమాజంలో రక్తం కొరత అధికంగా వుందన్నారు. రక్తం దానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడే రక్త దాతలుగా నిలవాలి అన్నారు. అలాగే ఎన్నిసార్లు రక్తాన్ని ఇచ్చిన మళ్లీ శరీరంలో రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు. రక్తాన్ని ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని అపోహల నుంచి ప్రజలు చైతన్యవంతులు కావాలని రక్తాన్ని ఇచ్చి ప్రాణాన్ని నిలుపుటలో భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి రోజు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాహాత్మ హెల్పింగ్ హాండ్స్ వారి బృందాన్ని అభినందించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి అధికంగా ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇలాంటి సేవ సంస్థలు యువత ను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ ప్రతినిధులు అధికారులు ప్రజా ప్రతినిధులు రక్త దాతలు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

-భూమి పూజ చేసిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, విశాల భారతి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పాలకుర్తి మండల సోమనాథ పద్మశాలి సంఘం వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం తరుపున నిర్మించనున్న పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూసీఎం కెసిఆర్ నేతృత్వంలో స్వరాష్ట్రం సాధించి ప్రభుత్వం ఏర్పడిన తరువాతే కులవృత్తులకు గౌరవం లభించింది అన్నారు. సమైక్య రాష్ట్రంలో మన కుల వృత్తులకు ఎప్పుడైనా న్యాయం చేశారా? అనేది పద్మశాలీలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. అలాగే పద్మశాలి కుటుంబాల ఉపాధి కోసం బతుకమ్మ చీరలను నేసే బాధ్యత కల్పించారన్నారు. నేతన్నలకు పని కల్పించి వారు గౌరవంగా బతికేలా చేసిన ఘనత మన సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు మన ప్రాంతంలో వలస జీవులుగా మారుతున్న నేతన్నలను తిరిగి రాష్ట్రానికి రప్పిస్తున్నది మన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మెగా టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొడకండ్ల లో వచ్చే నెల ఆరో తేదీన మినీ టెక్స్టైల్ పార్కు శంకుస్థాపన చేయబోతున్నామన్నారుపద్మశాలీ బిడ్డ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు చేసిన ఉద్యమాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. అలాగే పద్మశాలి ముద్దు బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీతో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే భాగ్యం తనకు లభించింది అన్నారు. వారి సలహాలు సూచనలు ఉద్యమంలో చాలా ఉపయోగపడ్డాయన్నారుతెలంగాణ రాష్ట్రం కొరకు మంత్రి పదవిని వదిలి రాజకీయాలకు స్వస్తి చెప్పి, చివరి వరకు పోరాటం చేశారు అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమం కూడా బాపూజీ జల దృశ్యం నుంచే మొదలైందని చెప్పారు. పద్మశాలి నేతలు నల్ల నరసింహులు కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికి ఆదర్శమని మంత్రి అన్నారు త్వరలో నల్ల నరసింహులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను పాలకుర్తిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పద్మశాలీలు చాలా గౌరవంగా బతికే వారని ప్రాణం పోయినా కూడా ఇచ్చిన మాట మీద నిలబడు నిలబడతారని వారిని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత కూడా తనదేనని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. పద్మశాలి నేతన్నలకు పెన్షన్ అందిస్తున్నామని ఇప్పుడు నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి 40 లక్షల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం 20 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ప్రజల ముంగిట్లో కి తీసుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పద్మశాలి సంఘం నేతలు మండల పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- చేనేత సహకార సంఘం 67వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి:** చేనేతల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. పోచంపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ 67వ వార్షిక 65వ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. మేనేజర్, అకౌంటెంట్ చే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 2021 నుండి 2023 సం"బ్యాలన్స్ షీట్ ని సంఘసభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల కు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి చేనేతలకు అండగా నిలిచిందని తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో చేనేత ఆత్మహత్య లు తగ్గాయని అలాగే కాటన్ వస్త్రాల ఉత్పత్తి మరింత పెరగాలని అన్నారు. అనంతరం ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చిన ఎక్స్ గ్రేషియా చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మేరు కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

మేరు సంఘ మండల అధ్యక్షుడు కీర్తి రాజ్ కమల్

**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి పట్టణ కేంద్రంలోని మేరు కుల సంఘ భవనంలో శనివారం మేరుకుల సంఘ మండల కమిటీ సమావేశం జరిగింది,ఈ సమావేశం లో మండల మేరు సంఘ అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ పాల్గొని మాట్లాడుతూ" సమైక్య రాష్ట్రంలో మేరు కులాన్ని పట్టించుకోని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదిసంవత్సరా లుగా తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల సంఘాలను అభివృద్ధి చేస్తున్నది మా మేరు కులాన్ని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు, కావున మా కులానికి కావలసిన పథకాలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ మా యొక్క డిమాండ్స్ ను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు, పాలకుర్తి మండలంలో ఉన్న అర్హులైన ప్రతి మేరు కులస్తులకు బిసి బందులక్ష రూపాయలు ప్రకటించాలి, 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రతి సభ్యునికి పింఛన్ ఇవ్వాలి,ప్రతి మేరు కుల సభ్యులకు లేటెస్ట్ జూకి కుట్టు మిషన్ల ను అందజేయాలి,మేరు టైలర్ షాపులకు 100 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ప్రకటించాలి,టెక్స్టైల్ పార్కులో మేరు కులస్తులకు అవకాశం కల్పించాలి కావున పై డిమాండ్స్ అన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మండల మేరు సంఘ సీనియర్ సభ్యులు సోమసత్యం గూడూరు సోమయ్య గూడూరురవి కోశాధికారి కీర్తి యాదగిరి ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు సోమ శ్రీనివాస్ కార్యదర్శి గట్ల నాగరాజు మాడిశెట్టి లక్ష్మీనారాయణ మాడిశెట్టి సతీష్ మేరు కుల సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్‌నాయకుడి సంఘీభావం

**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంఘీభావం తెలిపి సమ్మె ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ రామన్నపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు & అంగన్వాడీ ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 20 రోజులు గా చేస్తున్న సమ్మెకు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన సమ్మె స్థలి వద్దకు కాంగ్రెస్ నాయకులతో కలిసి వచ్చి సంఘీభావం తెలిపి సమ్మె ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేశ్ , నర్సిరెడ్డి , మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి , గుండాల సతీష్ గౌడ్ , నర్సింహ , బిక్షం , దుర్గయ్య , కృష్ణ యం.డి యూసుఫ్ , యూత్ కాంగ్రెస్ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు చనగోని రాజశేఖర్ గౌడ్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 14 కబడ్డీ విజేత సుధా టెక్నో స్కూల్

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండలం చెన్నూరు ప్రభుత్వ స్కూల్ లో జరుగుతున్న ఎస్ జీ ఎస్ ఐ మండల స్థాయి కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలలో మండలంలో లోని అన్ని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, శనివారం జరిగిన అండర్ 14 కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు అద్భుతంగా రాణించి వల్మిడి జట్టు పై విజయం సాధించింది ఆటల పోటిలలో విద్యార్థులందరు పాల్గొనే లాగ కృషి చెయ్యాలని తెలుపుతూ విజేతలను హెడ్ మాస్టర్ నర్సయ్య ఎం వి ఐ గంట రవీందర్ సుధా హై స్కూల్ కరెస్పాండంట్ రాపాక విజయ్ పి ఈ టీ లు శ్రీనివాస్ అశోక్ శరత్ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు విద్యార్థులను అభినందించారు గేమ్స్ నిర్వాహకులను విజేతలను క్రీడా అభిమానులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.





# రాష్ట్ర ప్రభుత్వం ఆర్య వైశ్యుల సమస్యలను పరిష్కరించాలి

**జఫర్ గడ్, విశాల భారతి :** పేదింటి వైశ్యులను ఆదుకు నేందుకు వైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి ఏళ్ళు గడుస్తున్న ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చలేదని జనగామ జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి పేర్కొంటూ తక్షణమే పేదింటి వైశ్యులను ఆదుకునే దిశగా సీఎం కృషి చేయాలని డిమాండ్ చేసారు.ఫెడరేషన్ సాధన కోసం ఆర్య వైశ్య రాష్ట్ర నాయకత్వం హైదరాబాద్ లో శనివారం చేపట్టిన దీక్షకు మద్ధతుగా జఫర్ గడ్ మండల కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు ప్రత్యేక బస్సులో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా చిట్టిమళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుచూ..రాష్ట్రంలో లక్షలాదిమంది ఆర్యవైశ్యులు పేదరికంలో మగ్గుచున్నార న్నారు.ఎలాంటి రిజర్వేషన్ సౌకర్యాలు లేకపోవడం వలన చదువులకు, ఉద్యోగాలకు ఆర్యవైశ్యులు దూరమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులను ఆదు కుంటామని కేసిఆర్ హామి ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేదన్నారు.తక్షణమే ఆర్యవైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి పదికోట్ల కార్పస్ పండ్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు ఆర్య వైశ్యనాయకులు రేవూరి రమేష్,బోనగిరి శ్రవణ్ కుమార్,అంచూరి యుగంధర్,దాంశెట్టి రామయ్య, దొడ్డ రమేష్,గందె సోమన్న,కొనిశెట్టి వెంకన్న, బెలిదె హరిశంకర్ పాల్గొన్నారు.



# గౌడ గర్జనను సక్సెస్ చేయాలి

**జఫర్ గడ్, విశాల భారతి :** జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి జీ,ఓబులాపూర్ గ్రామాల్లో శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటో తేదీన హన్మకొండలో ఏర్పాటు చేసిన గౌడ గర్జన గోడ పత్రికను ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ కో కన్వీనర్ గడ్డం రాజు గౌడ్ ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి లో స్థానిక సర్పంచ్ అన్నెపు పద్మఅశోక్, ఉప సర్పంచ్ షరీఫ్, గౌడ గీత కార్మిక సంఘం అధ్యక్షులు గుండెబోయిన సతీష్ గౌడ్ లు అలాగే ఓబులాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరిండం జరిగింది. తదుపరి గడ్డం రాజు గౌడ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు గౌడ గీత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, గీత కార్మికుల సంక్షేమానికి 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని చెప్పి ఒక రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వలేద,ని గౌడ్ లకు రాజకీయంగా ప్రాధాన్యత అన్ని పార్టీలు ఇవ్వట్లేదని తక్షణమే, ప్రభుత్వం గౌడ్ అన్న బందు 10 లక్షల రూపాయల ప్రకటించాలని కోరారు. అదే విధంగా మిత కార్మికులకు ఉచితంగా సేఫ్టీ మేకులు ఇవ్వాలని, ఈత కార్మికులకు గతంలో ఇస్తామని హామీ ఇచ్చిన మోపేట్ బాండ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు తలపెట్టిన గౌడ గర్జనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ గౌరవ మండల అధ్యక్షులు మెరుగు నరసింగం గౌడ్ కేజీ కేస్ మండల కార్యదర్శి తాళ్లపల్లి మహేందర్ గౌడ్ గీత కార్మికులు కొమురయ్య, రాజేందర్, ఎల్లగౌడ్ తదితరుల పాల్గొన్నారు.



# ఐలమ్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహావిష్కరణ

**తిరుమలయపాలెం, విశాల భారతి:** నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా దొర గడీలను కూల్చి వేలఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన వీరశాలి భూమి,భుక్తి, వెట్టిచాకిరీ విముక్తికోసం విరోచితంగా పోరాడిన విరనారి చిట్యాల ఐలమ్మ అని కొత్తపల్లి రాములు అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చిట్యాల యూత్ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కు ముఖ్య అతిధిగా చిట్యాల ఐలమ్మ మనవడు చిట్యాల రాం చంద్రయ్య, ముని మనవడు సంపత్, ముని మనవరాలు శ్వేత పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాం చంద్రయ్య మాట్లాడుతూ ఆనాడు జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్నికణమే వీరనారి చాకలి ఐలమ్మ అని నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతో భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపు దాల్చిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం కల్పించి సాయుధ పోరాటాన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ. వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్నికణం చాకలి ఐలమ్మ అన్నారు. స్త్రీ జాతికి ఆదర్శనీయమని ఆమె జీవితం మహిళా లోకానికి మార్గదర్శకమని ఆమె పోరాట స్ఫూర్తి, దేశ్ ముఖ్ ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు మొగ్గ అనిల్, చిట్యాల ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రయ్య, ముని మనవడు సంపత్, కమిటీ సభ్యులు కొత్తపల్లి రాములు, కొత్తపల్లి శ్రీను, కొత్తపల్లి మధు, ఏనుగంటి కృష్ణ, కొత్తపల్లి నాగయ్య, కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి హరీష్, కొత్తపల్లి కృష్ణ, కొత్తపల్లి గణేష్, కొత్తపల్లి మన్సూర్, కొత్తపల్లి సైదులు, కొత్తపల్లి గోపయ్య, దమర్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

**చిట్యాల,విశాలభారతి:** ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ గ్రామానికి చెందిన కళ్లెం బొందయ్య బిక్షాటన (బాలసంతు) చేస్తుండేవాడు. కుల వృత్తిలో భాగంగా భిక్షాటన శుక్రవారం రోజు చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి వెళ్లి TS 30D3716 నంబర్ గల ద్విచక్ర వాహనం పై తిరిగి వస్తుండగా సాయంత్రం 6గం.ల సమయంలో బైక్ వేగానికి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో బలమైన



గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుడి భార్య కళ్లెం ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.



# స్వచ్ఛత శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చదారాలను చక్కబట్టలో వేసి బయటకు పంపించాలని పేర్కొన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కాలనీలో ర్యాలీగా తిరిగారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, శ్రీమన్నారాయణ, శేఖర్, విజయ్, మాధవ్, రాజేశ్వరి, మున్నా తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఉస్తాద్ భగత్ సింగ్
## ఇంటెన్స్ షూటింగ్ షెడ్యూల్ పూర్తి

పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ క్రేజీ కాంబినేషన్ లో పవర్-ప్యాక్డ్ మాసీవ్ యాక్షనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. రానున్న రోజుల్లో ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో వస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. వర్క్స్ జరుగుతున్న తీరుతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తోంది. గబ్బర్ సింగ్ లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కావడంతో పాటు సినిమా గ్లింప్స్ కి అన్నివైపుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో ఉస్తాద్ భగత్ సింగ్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా, పవన్ కళ్యాణ్ మళ్లీ పోలీసుగా అలరించబోతున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ లో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు.

# నయన్‌కి జవాన్‌తో మరిన్ని ఆఫర్లు



లేడీ సూపర్ స్టార్ నయనతార నాలుగు పదుల వయసుకి చేరువ అవుతోంది. అయితే ఆమె అందం మాత్రం పాతికేళ్ల వయసు వద్దే ఆగిందా అనే అనుమానం కలుగుతోంది. పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలకు తల్లి అయినా కూడా నయనతార ఇంకా ఏమాత్రం అందం తగ్గకుండా మరింత అందంగా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ నయన్ సొంతం అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా నయనతార తాజాగా బాలీవుడ్ లో జవాన్ సినిమా తో అడుగు పెట్టి వెయ్యి కోట్ల క్లబ్ లో చేరింది. షారుఖ్ ఖాన్ తో ఆ సినిమా లో నటించిన ముద్దుగుమ్మ నయనతార కి అక్కడ నుండి మరిన్ని ఆఫర్లు వస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక తమిళ్ లో ఈమె ఎప్పుడూ బిజీ అనడంలో సందేహం లేదు. మొత్తానికి నయన్ ఓ రేంజ్ లో బిజీగా ఉంది. గాడ్స్ ఓన్ కంట్రీ లైకా ప్రొడక్షన్‌స్‌కు స్వాగతం సాధారణంగా కమర్షియల్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే కెరీర్ లో కొనసాగగలరు. ముఖ్యంగా ఇన్నాళ్లు స్టార్ హీరోయిన్ గా ఉండాలి అంటే కచ్చితంగా స్కిన్ షో చేయాల్సి ఉంటుంది. కానీ నయనతార కెరీర్ ఆరంభం లో స్కిన్ షో చేయడంతో పాటు ఏకంగా బికినీ కూడా ధరించింది. కానీ ఆ తర్వాత తన పద్దతి పూర్తిగా మార్చుకుంది. పద్దతి అయిన ఔట్ ఫిట్ లో మాత్రమే కనిపిస్తూ వచ్చింది. ఎక్కువ శాతం చీర కట్టు లో నయన్ కనిపిస్తూ ఉండేది. చాలా కాలం తర్వాత నయనతార క్లీవేజ్ షో చేయడం తో పాటు థైస్ ను ఎక్స్ పోజ్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఈ మధ్య కాలంలో నయన్ ని ఇంత అందంగా చూడలేదు అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో నయన్ ను మరింత అందంగా హాట్ గా వెండి తెరపై చూడబోతున్నామా అన్నట్లుగా ఫ్యాన్స్ ఆతృతతో ఎదురు చూస్తున్నారు. ఇదే అందాల ఆరబోత చేస్తే యంగ్ స్టార్ హీరోలకు మళ్లీ నయన్ మోస్ట్ వాంటెడ్ గా మారే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో మోహన్ లాల్



డైనమిక్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా గురించి వస్తోన్న అప్డేట్లు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. రోజురోజుకూ కన్నప్ప మీద అంచనాలు పెరిగిపోతున్నాయి. పాన్ ఇండియ సినిమాగా కన్నప్ప ను మంచు విష్ణు భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. మంచు విష్ణు ఈ సినిమాను భారీ ఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది. ఈ మూవీలో ప్రభాస్ కూడా ఓ ముఖ్య పాత్రను పోషించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో స్టార్ ఈ సినిమాలోకి వచ్చారు. మాలీవుడ్ సూపర్ స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ సైతం కన్నప్ప సినిమాలో ఓ ముఖ్య పాత్రను పోషించబోతున్నారు. ఈ మేరకు మంచు విష్ణు రీసెంట్‌గా మోహన్ లాల్‌ను కలిశారు. ఈ మేరకు వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి.

# మామా మశ్చీంద్ర ప్రేక్షకులని ఖచ్చితంగా సర్ ప్రైజ్ చేస్తుంది

**: హీరోయిన్ ఈషా రెబ్బా**

నైట్రో స్టార్ సుధీర్ బాబు, యాక్టర్ -ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామ మశ్చీంద్ర. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం టీజర్ ట్రైలర్ తో పాజిటివ్ బజ్ ని క్రియేట్ చేసింది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. అక్టోబర్ 6న సినిమా విడుదలౌతున్న నేపధ్యంలో ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించిన ఈషా రెబ్బా విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నన్ను ఈ సినిమా కోసం ప్రొడక్షన్ టీం నుంచి సంప్రదించారు. హర్షవర్ధన్ గారు డైరెక్టర్ గా చేస్తున్నారని చాలా అనందంగా అనిపించింది. ఐతే ఇందులో విశాలాక్షి పాత్రకు నేను అయితే బావుంటుందని సుధీర్ బాబు గారు నాపేరు సజెస్ట్ చేశారని తెలిసి చాలా ఆనందం అనిపించింది . హర్షవర్ధన్ గారు కథ చెప్పినపుడు చాలా ఎక్సయిటెడ్ గా అనిపించింది. చాలా మలుపులు, ఎంటర్ టైనర్ మెంట్ వున్న కథ ఇది. అవుట్ పుట్ చూసిన తర్వాత ఎక్సయిట్మెంట్ ఇంకా పెరిగింది. ఆయన చెప్పింది చాలా క్లియర్ గా క్లారిటీతో తీశారు. కామెడీ ఎమోషన్స్ ఫన్ .. అన్నీ ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో ప్రతి పది నిమిషాలకు ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ వుంటుంది. చాలా ట్విస్ట్ అండ్ టర్న్స్ వుంటాయి. ఈ సినిమాలో నా పాత్ర పేరు వైరల్ విశాలాక్షి. తను టిక్ టాక్ వీడియోలు చేస్తుంది. ఇలాంటి పాత్ర చేయడం నాకూ కొత్తగా వుంటుంది. ఇందులో కొన్ని వైరల్ గా వుండే వీడియోస్ చేశాను. నా పాత్ర చాలా హైపర్ గా వుంటుంది. సుధీర్ బాబు గారు ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. దుర్గా గెటప్ సెట్స్ లోకి వచ్చినపుడు అసలు గుర్తుపట్టలేకపోయాను. ఆయన సుధీర్ బాబు అని తెలిసి ఆశ్చర్యపోయాను. సినిమా చూస్తున్నప్పుడు కూడా ప్రేక్షకులకు ఆ సర్ప్రైజ్ వుంటుంది. సుధీర్ బాబు గారు చాలా అద్భుతంగా నటించారు.




# చంద్రబోస్ చేతుల మీదుగా 'మిస్టరీ' సినిమా పాట విడుదల




పి.వి.ఆర్ట్స్ పతాకంపై వెంకట్ పులగం నిర్మాత గా తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "మిస్టరీ". తనికెళ్ల భరణి, అలీ, సుమన్ లు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా లో సాయి కృష్ణ, స్వప్న చౌదరి హీరో హీరోయిన్ గా నటించారు. అయితే ఈరోజు సంగీత దర్శకుడు రామ్ తవ్వ స్వరపరిచిన 'ఎదురయ్యే సవాళ్లు' పాట ను ఆస్కార్ అవార్డు విజేత పాటల రచయిత చంద్ర బోస్ గారు విడుదల చేశారు. 'మిస్టరీ' చిత్రం అక్టోబర్ 13న విడుదల అవుతుంది. ఈ సందర్భంగా పాటల రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ "మిస్టరీ సినిమా లో 'ఎదురయ్యే సవాళ్లు' అనే గీతాన్ని ఆవిష్కరించాను, పాట చాలా బాగుంది. ఈ పాటకి సాహిత్యం అందించిన శ్రీనివాస్ సూర్య కి, పాడిన మనోజ్ కి అభినందలు. సినిమా లో కథానాయికగా చేసిన స్వప్న చౌదరి నాకు ఆస్కార్ వచ్చినప్పుడు మొదటగా మా ఊర్లో నా సన్మాన కార్యక్రమానికి యాంకర్ గా వ్యవహరించింది, చాలా చురుకైన అమ్మాయి, అలాగే డైరెక్టర్ గా కథానాయకుడిగా తల్లాడ సాయికృష్ణ ప్రతిభ చాలా ఆమోగం, సాయికృష్ణ కి మంచి భవిష్యత్తు ఉంది, చిత్ర నిర్మాత కి చిత్ర బృందానికి విజయం చేకూరాలని ఆశిస్తున్నాను.

# బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్ సెన్సేషన్




ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఎవరికీ సాధ్యం కానీ రికార్డును సుసాధ్యం చేసుకున్న ఏకైక హీరో కింగ్ ఖాన్ షారూఖ్. ఈ అరుదైన రికార్డును ఆయన ఒకే ఏడాదిలోనే సాధించటం విశేషం. 'జవాన్' సినిమాతో వరుసగా రెండో సారి టాప్ గ్రాసర్ సాధించిన హీరోగా ఆయన నిలిచారు. అంతే కాకుండా రూ.600 కోట్ల కలెక్షన్స్ సాధించిన తొలి సినిమా ఇది ఓ రికార్డ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 7న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికీ సూపర్బ్ కలెక్షన్‌స్‌ను సాధిస్తూ దూసుకెళ్తోంది. శుక్రవారం జవాన్ సినిమా హిందీ చలన చిత్ర చరిత్రలో టాప్ గ్రాసర్ మూవీగా హిస్టరీని క్రియేట్ చేసి ఓ బెంచ్ మార్క్‌ను సెట్ చేసింది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రూపొందిన జవాన్ సినిమా విడుదలైన రోజు నుంచి బాక్సాఫీస్ దగ్గర రికార్డ్ వసూళ్లను సాధిస్తూ హిస్టరీ అనే పదానికి పర్యాయపదంగా నిలుస్తోంది. సరికొత్త రికార్డులను వసూళ్ల పరంగా ఈ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. హిందీ సినిమాల పరంగా రూ.525.50 కోట్లు, ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రూ.584.32 కోట్లను సాధించిన జవాన్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.1043.21 కోట్లకు వసూళ్లను రాబట్టి అన్ని రికార్డులను బద్దలు కొట్టింది.

# అక్టోబర్ 13న 'రాక్షస కావ్యం'



అక్టోబర్ 6న రిలీజ్ కావాల్సిన "రాక్షస కావ్యం"* సినిమా మరో వారం ఆలస్యంగా అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు సిల్వర్ స్క్రీన్ మీద సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చేందుకు పోస్ట్ ప్రొడక్షన్ లో మరింత క్వాలిటీ కోసమే వారం రోజులు "రాక్షస కావ్యం" మూవీ రిలీజ్ ను అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని మేకర్స్ తెలిపారు. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా "రాక్షస కావ్యం". ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్ లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్ రెడ్డి, వసుందర దేవి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. "రాక్షస కావ్యం" చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. రా అండ్ రస్టిక్ మూవీగా "రాక్షస కావ్యం" ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ తో పాటు పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అమ్మ పాట, విలన్స్ ఆంథెమ్ పాటలు ఇన్‌స్టంట్ హిట్ అయ్యాయి. ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు "రాక్షస కావ్యం" ఇవాళ్టి ట్రెండ్ కు కావాల్సిన సినిమా అంటూ అప్రిషియేట్ చేశారు. ఈ అంచనాలన్నీ అక్టోబర్ 13న థియేటర్స్ లో రీచ్ అవుతామని మూవీ టీమ్ నమ్మకంతో చెబుతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.